ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.01.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో, దేశ భక్తి స్ఫూర్తితో జరుపుకుంటున్నారు. రాజ్యాంగ అత్యున్నత విలువలకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.
2. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ రోజు నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తోంది.
3. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో విశ్వ విద్యాలయాలను బలోపేతం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
4. వరంగల్ లో లారీ బోల్తా పడిన ప్రమాదంలో ఐదుగురు మరణించారు.

--------------------

**LEAD REPUBLIC DAY**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఈరోజు తెలంగాణా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో, దేశభక్తి స్ఫూర్తితో జరుపుకుంటున్నారు. త్రివర్ణ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర యోధుల, రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకుంటున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ప్రధాన ఉత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం

స్వీకరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ అత్యున్నత విలువలను నిలబెట్టే భవిష్యత్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో కోటీ 59 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని చెప్పారు. ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందనీ, ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందచేస్తోందని చెప్పారు.

-----------బైట్- గవర్నర్---------------

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని, తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకు ముందు పెరేడ్ గ్రౌండ్స్ లోని అమరవీరుల స్తూపం దగ్గర పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.

**(NAIK/PTC-HYD)**

-------------------------------

**DAY - HIGH COURT**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర హైకోర్టులో యాక్టింగ్ చీఫ్ జస్టిస్, జస్టిస్ Sujoy Paul జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో పెండింగు కేసుల తగ్గింపులో గణనీయమైన ప్రగతి సాధించినట్లు ఆయన చెప్పారు.

**(బైట్ - చీఫ్ జస్టిస్ )**

**(MSL)**

--------------------------------

**DAY- ASSEMBLY**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తెలంగాణ శాసనమండలి, శాసనసభ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. శాసన మండలి ఛైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి సాయుధ పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. శాసన సభాపతి ప్రసాద్ కుమార్ శాసన సభ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. **GHMC** ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఇలంబర్తి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో జాతీయ జెండా ఎగురవేశారు.

హైదరాబాద్ జల మండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ. అశోక్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో క్లస్టర్ అధిపతి హరిసింగ్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి ఎం.ఎస్. మహేష్, కార్యక్రమాల అధికారి సుంకసారి రమేష్, ఉన్నతాధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**(MSL)**

--------------------------

**DAY-PARTIES**

గణతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీ కార్యాలయాల్లో  ఘనంగా నిర్వహించాయి. ప్రదేశ్ కాంగ్రేసు కమిటీ ప్రధాన కార్యాలయం- గాంధీభవన్ లో పి సి సి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. BJP రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు.  పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

BRS కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో శాసన మండలి ప్రతిపక్ష నేత ఎస్. మధుసూదనా చారి జాతీయ జెండా ను ఎగురవేశారు. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**(MSL)**

--------------------------

**పథకాలు**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను మండలానికి ఒక

గ్రామంలో ఈ రోజు ప్రారంభిస్తున్నారు. ముందుగు 621 గ్రామాల్లో ఈ పథకాలు అమలు చేస్తారు. మార్చి నెలాఖరు నాటికి మొత్తం అమలు ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఈ రోజు ఆదివారం సెలవు కావడంతో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు రేపు జమ అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా చంద్రవంచలో జరిగే కార్యక్రమంలో ఈ మధ్యాహ్నం ఈ పథకాలను ప్రారంభిస్తారు.

**DESK**

--------------------------

**సీఎం యూనివర్సిటీ**

హైదరాబాద్ లోని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఆవిష్కరించారు. యూనివర్సిటీలో పలు భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కేవలం సర్టిఫికెట్ల కోసమే కాదని, ఇదొక సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయాలకు సంబంధించి యూజీసీ మార్పులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సమాజాన్ని మెరుగ్గా తీర్చి దిద్దే బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందని అన్నారు. ఇందుకోసం పదేళ్లకు సరిపడ ప్రణాళికలను సిద్ధం చేయాలని, వాటిని అమలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**MSL**

----------------------------

**మృతి**

శాసన మండలి మాజీ సభ్యుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, పాత్రికేయుడు ఆర్. సత్యనారాయణ సంగారెడ్డిలో మృతి చెందారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు. తెలంగాణ ఉద్యమంలో ఆయన క్రీయాశీలక పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ్, మాజీ మంత్రి హరీష్ రావు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

**పీటీసీ**

-----------------------

**DAY- DISTRICTS**

వివిధ జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు జాతీయ పతాకాలు ఎగురవేసి ఆయా జిల్లాల అభివృద్ధిని సమీక్షించారు. కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా కలెక్టర్ పమెల సత్పతి I జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మువ్వన్నెల బెలూన్ లను గాలిలోకి వదిలారు. స్వాతంత్ర సమరయోధులను బండి సంజయ్ సత్కరించారు.

ఖమ్మం లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జాతీయ జెండాను ఆవిష్కరించారు. రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు.

జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో,ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం ఆవరణలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో,ఎస్పీ అఖిల్ మహాజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నాగర్‌కర్నూల్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జాతీయ పతాకం ఎగురవేశారు.

కామారెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జాతీయ జెండా ఎగర వేశారు.

**పీటీసీలు**

---------------------------------